టన్నెల్‌లో కొనసాగుతున్న మట్టి తవ్వకాలు

ఊట నీటి పంపింగ్ ప్రక్రియ వేగవంతం

పర్యవేక్షణ ప్రత్యేక అధికారి సమీక్ష

నవతెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో నిరంతరాయంగా మట్టితవ్వకాలు కొనసాగుతున్నాయి. ఈట నీటి పంపింగ్ ప్రక్రియను వేగవంతం చేశారు. ఎస్కవేటర్లతో మట్టితవ్వకాలు చేస్తూ.. సహాయ చర్యలు ముమ్మరం చేశారు. ఉబికి వస్తున్న నీటి ఊటను అరికట్టడానికి సాంకేతిక సమస్యలు ఎదురవుతున్నాయి. ఎస్-ఎల్‌బీసీ టన్నెల్ ఆఫీస్ వద్ద సహాయక చర్యలపై డిజాస్టర్ అండ్ మేనేజ్మెంట్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ అరవింద్‌కుమార్, పర్యవేక్షణ ప్రత్యేక అధికారి శివ శంకర్ బుధవారం ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. మిగిలిన ఆరుగురు కార్మికుల కోసం సహాయక చర్యల వేగవంతానికి ప్రత్యేక కృషి చేస్తున్నట్టు తెలిపారు. 4 ఎస్కవేటర్‌లతో మట్టి తవ్వకాలు కొనసాగిస్తున్నారు. మట్టిని కన్వేయర్ బెల్టు ద్వారా బయటికి తరలిస్తున్నట్టు, మట్టి తవ్వకాలకు అడ్డుపడుతున్న టీబీఎం భాగాలను తొలగిస్తూ సహాయక చర్యలు వేగవంతం చేస్తున్నట్టు వివరించారు. టన్నెల్ లోపల 2.5 కిలోమీటర్లకు ఒకటి చొప్పున 5 పంపింగ్ స్టేషన్‌ల ద్వారా నీటిని కృష్ణానదిలోకి పంపుతున్నట్టు చెప్పారు. మట్టి తవ్వకాల అనంతరం లోకో ట్రాక్‌ను పునరుద్ధరిస్తున్నట్టు తెలిపారు. ఈ సమీక్ష సమావేశంలో ఆర్మీ అధికారి వికాస్ సింగ్, ఎన్‌డిఆర్‌ఎఫ్ అధికారులు డాక్టర్ హరీష్, సింగరేణి మైన్స్ రెస్క్యూ జనరల్ మేనేజర్ బైద్య, నాగర్‌కర్నూల్ ఆర్డీఓ సురేష్, ఎస్‌డిఆర్‌ఎఫ్, హైడ్రా, దక్షిణ మధ్య రైల్వే అధికారులు, ఇరిగేషన్ ఈఈ శ్రీనివాస్, జేపీ కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

కారును ఢీకొట్టిన బైక్.. ఇద్దరు యువకులు మృతి

సికింద్రాబాద్‌లో ఘటన

నవతెలంగాణ-బేగంపేట

సికింద్రాబాద్ మహంకాళి పోలీస్ స్టేషన్ పరిధిలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో ఇద్దరు యువకులు మృతిచెందారు మహంకాళి పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. బన్సీలాల్ పేట డివిజన్‌కు చెందిన ప్రణయ్(18), హర్షిత్ (21) జీహెచ్ఎంసీ వేస్ట్ కంట్రోల్‌లో పనిచేస్తున్నారు. బుధవారం ఉదయం 5 గంటలకు ఇద్దరూ కలిసి స్పోర్ట్స్ బైక్‌పై మహంకాళి పీఎస్ పరిధిలోని ఎస్డీ రోడ్డులో వెళ్తున్నారు. ఈ క్రమంలో మినర్వా గ్రాండ్ హోటల్ చౌరస్తా వద్ద అతివేగంగా స్విఫ్ట్ డిజైర్ కారును వారు ఢీకొట్టారు. దాంతో ప్రణయ్ అక్కడిక్కడే మృతిచెందాడు. హర్షిత్‌ను గాంధీ ఆస్పత్రికి తీసుకెళ్తుండగా మార్గమధ్యలో చనిపోయాడు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

తిమ్మాపూర్‌లో ఘోర రోడ్డు ప్రమాదం

భార్యాభర్తలు మృతి

మృతులిద్దరూ ప్రభుత్వ ఉద్యోగులు

నవతెలంగాణ-కొత్తూరు

కొత్తూరు మున్సిపాలిటీ పరిధిలోని తిమ్మాపూర్ వద్ద జాతీయ రహదారి-44పై ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో భార్య అక్కడికక్కడే మృతిచెందగా, భర్త ప్రయివేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి మృతి చెందాడు. సీఐ నరసింహారావు తెలిపిన వివరాలు ప్రకారం.. కల్వకుర్తి మండలం రఘుపతిపేట గ్రామానికి చెందిన పాండు(45), సక్కుబాయి(38) దంపతులిద్దరూ ప్రభుత్వ ఉద్యోగం చేస్తూ హైదరాబాద్‌లోని రామంతపూర్‌లో నివాసం ఉంటున్నారు. సక్కుబాయి అమ్మగారి ఇల్లు కొందుర్గుకు వెళ్లిన వీరిరువురూ మంగళవారం రాత్రి హైదరాబాద్‌కు స్కూటీపై తిరుగు ప్రయాణమయ్యారు. మార్గమధ్యలో తిమ్మాపూర్ సమీపంలోకి రాగానే వెనుక నుంచి వచ్చిన లారీ బ్రేక్‌లు ఫెయిల్‌కావడంతో ముందుగా వెళ్తున్న ట్రాక్టర్‌ను బలంగా ఢీ కొట్టింది. అంతటితో ఆగకుండా స్కూటీపై వెళ్తున్న దంపతులపైకి దూసుకుపోయింది. ఈ ప్రమాదంలో సక్కుబాయి అక్కడికక్కడే మృతిచెందింది. పాండును హైదరాబాద్‌లో ఉన్న ప్రయివేట్ ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి మంగళవారం అర్ధరాత్రి మృతి చెందాడు. ట్రాక్టర్ డ్రైవర్‌కు సైతం తీవ్ర గాయాలయ్యాయి. ప్రమాదం జరగడంతో జాతీయ రహదారిపై భారీగా ట్రాఫిక్ నిలిచిపోయింది. స్థానిక సీఐ నరసింహారావు, ఎస్ఐలు మురళిగౌడ్, సత్యశీలరెడ్డి ఘటనా స్థలానికి చేరుకుని ట్రాఫిక్ క్లియర్ చేశారు. మృతులకు ఇద్దరు కుమార్తెలు, ఇద్దరు కుమారులు ఉన్నారు. మృతుడు పాండు హైదరాబాద్‌లోని అంబర్‌పేటలో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తుండగా, అతని భార్య సక్కుబాయి మహేశ్వరం మండలంలోని ఎన్డీ తండాలో పంచాయతీ కార్యదర్శిగా పనిచేస్తుంది. వీరి మృతితో మహేశ్వరం మండల పంచాయతీ కార్యదర్శులు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు. తమ తోటి ఉద్యోగి మృతి చెందడంతో వారు సంతాపం వ్యక్తం చేశారు.

చేయూతకు గండి

(మొదటిపేజీ తరువాయి)

పేషెంట్స్ 4105 మంది, బీడీ టేకేదార్లు 3825 మందికి రాష్ట్ర ప్రభుత్వం పింఛన్ చెల్లిస్తుంది.

15 నెలల పాలనలో 2,16,804 పింఛన్లు రద్దు

ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో భాగంగా ఆరు గ్యారంటీల్లో కొన్ని పథకాలను అమలు చేస్తూ వస్తున్నారు. అయితే పింఛన్ల విషయంలో ప్రభుత్వం కోత పెట్టిందన్న ప్రచారం జరుగుతోంది. ఇస్తామని చెబుతున్నా.. ఎప్పటినుంచి అన్నది మాత్రం చెప్పడం లేదు. ఇటీవల అసెంబ్లీలో ప్రకటన చేసినా స్పష్టత లేదు. రాష్ట్రంలో 11 రకాల పింఛన్లు కలిపి 2024 అక్టోబర్‌లో 44,49,767 మందికి చెల్లించారు. 2025 మార్చి నెలకు వచ్చే సరికి 42,51,331 మందికి మాత్రమే పింఛన్లు చెల్లిస్తున్నారు. మొదట్లో ఇచ్చిన పింఛన్లలో1,98,426 మందికి రద్దు చేశారు. అదే విధంగా 2024 అక్టోబర్ నాటికి రాష్ట్రంలో 5,14,422 మంది వికలాంగులకు ఆసరా పింఛన్లు చెల్లించారు. 2025 మార్చి నాటికి కేవలం 4,90,044 మందికే చెల్లిస్తున్నారు. ఈ ఐదు నెలల కాలంలోనూ 24,378 మంది వికలాంగుల పింఛన్‌ను ప్రభుత్వం రద్దు చేసిందని వికలాంగులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

24.85 లక్షల మంది దరఖాస్తుదారుల ఎదురు చూపు

కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినందున తమకు పింఛన్లు మంజూరు అవుతాయని దరఖాస్తుదారులు ఎంతో ఆశగా ఎదురు చూశారు. ప్రభుత్వం నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమం ద్వారా ఆరు గ్యారంటీ పథకాల కోసం దరఖాస్తుల్ని స్వీకరించారు. అందులో చేయూత పథకం కిందపింఛన్ల కోసం రాష్ట్ర వ్యాప్తంగా 24.85 లక్షల మంది దరఖాస్తు చేశారు. ఉమ్మడి మెదక్ జిల్లాలో 75 వేల మందికి పైగా పింఛన్ల కోసం దరఖాస్తు చేసి సర్కార్ నిర్ణయం కోసం ఎదురు చూస్తున్నారు.

పెరగని పింఛన్.. నెరవేరని ఎన్నికల హామీ

అధికారంలోకి రాగానే పాత పింఛన్ డబ్బుల్ని పెంచి చెల్లిస్తామని హామీ ఇచ్చిన సీఎం రేవంత్‌రెడ్డి ఆ దిశగా చర్యలు తీసుకుంటున్న దాఖలాలు లేవు. గత ప్రభుత్వంలో వికలాంగులకు రూ.4016 ఇస్తున్నందున అదనంగా రూ.2 వేలు కలిపి రూ.6016 చెల్లిస్తామని హామీ ఇచ్చారు. ఇతర కేటగిరి పింఛన్‌దారులకు ఇస్తున్న రూ.2016కు అదనంగా రూ.2 వేలు కలిపి రూ.4016 ఇస్తామని హామీ ఇచ్చారు. చెప్పిన మాట ప్రకారం.. పింఛన్ డబ్బుల్ని పెంచి చెల్లించాలని వివిధ రకాల పింఛన్‌దారులు ఆందోళనలు చేస్తున్నారు.

పింఛన్ పెంచే వరకు ఉద్యమిస్తాం : ఎం.అడివయ్య, ఎన్‌పీఆర్‌డీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

పింఛన్ డబ్బుల్ని పెంచి చెల్లించాలి. అప్పటి వరకు రాష్ట్ర వ్యాప్తంగా పోరాటాన్ని కొనసాగిస్తాం. ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా ఎన్‌పీఆర్‌డీ ఆధ్వర్యంలో వివిధ రూపాల్లో పోరాటాలు చేస్తున్నాం. రాష్ట్ర ప్రభుత్వం ఇతర పింఛన్లతో పాటు వికలాంగులకు సంబంధించిన 24,378 మందికి పింఛన్లు రద్దు చేసింది. వాళ్లంతా స్వతహాగా ఆర్థిక పరిపుష్టిలేక ఇతరులపై ఆధారపడి జీవిస్తున్న వాళ్లే. ప్రభుత్వం వెంటనే రద్దు చేసిన పింఛన్లను పున:రుద్దరించాలి.

మహిళ హత్య కేసులో నిందితుడికి యావజ్జీవ శిక్ష

రూ.10 లక్షల జరిమానా

2023లో సంచలనం సృష్టించిన కేసులో రంగారెడ్డి జిల్లా కోర్టు తీర్పు

నర్సూడలో చంపి, సరూర్‌నగర్‌లో పూడ్చివేత



నవతెలంగాణ-శంషాబాద్

ప్రేమ పేరుతో దగ్గరై పెండ్లి చేసుకుంటానని నమ్మించి తర్వాత ఆమెను అడ్డు తొలగించుకోవడంలో భాగంగా పథకం ప్రకారం హత్య చేసిన వ్యక్తికి యావజ్జీవ శిక్ష పడింది. 2023లో సంచలనం సృష్టించిన ఈ కేసులో రంగారెడ్డి జిల్లా కోర్టు నిందితుడికి శిక్ష విధించింది. స్టేషన్ హౌస్ ఆఫీసర్ కె.నరేందర్‌రెడ్డి ఈ కేసు వివరాలను మీడియాకు వెల్లడించారు. హైదరాబాద్ సరూర్‌నగర్‌లోని రోడ్ నం.15 వెంకటేశ్వర కాలనీలో నివాసం ఉండే అయ్యగారి వెంకట సూర్య సాయికృష్ణ అలియాస్ ఏ.సాయి కృష్ణ పూజారి. కారుగంటి అప్పర(30) అతను పనిచేసే గుడికి వచ్చేది. ఈ క్రమంలో ఇద్దరి మధ్య పరిచయం ఏర్పడింది. ఆమెను నిందితుడు ప్రేమ పేరుతో పెండ్లి చేసుకుంటానని నమ్మించి వివాహేతర సంబంధం పెట్టుకున్నాడు. అంతకు ముందే అతనికి వేరే మహిళతో వివాహం జరిగింది. ఆ విషయాన్ని దాచిపెట్టి ఆమెను శారీరకంగా వాడుకున్నాడు. ఇదిలా ఉండగా కొద్ది రోజులకు తనను పెండ్లి చేసుకోవాలని బాధితురాలు గట్టిగా అడిగింది. దాంతో ఎలాగైనా ఆమెను అడ్డు తొలగించుకోవాలని సాయికృష్ణ పథకం వేశాడు. పథకంలో భాగంగా 2023 జూన్ 3వ తేదీన శంషాబాద్ మండలం నర్కూడ గ్రామ రెవెన్యూలో ఉన్న నవరంగ్ వెంచర్‌లోకి తన కారులో ఆమెకు తీసుకువెళ్లాడు. అక్కడ ఆమె ముఖానికి ఒక కవరు చుట్టి ఊపిరాడకుండా చేసి ఆ తర్వాత తలపై రాయితో కొట్టి చంపాడు. అనంతరం మృతదేహాన్ని రెండు రోజులపాటు కారులోనే ఉంచుకొని తర్వాత సరూర్‌నగర్‌లోని సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయం వెనకాల ఒక గుంత తవ్వి పాతి పెట్టాడు. అప్పర కనిపించకపోవడంతో ఆమె కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

సాయికృష్ణపై అనుమానం వ్యక్తం చేశారు. 05.06.2023న శంషాబాద్ పీఎస్‌లో మహిళ మృతి విషయంపై అప్పటి సీఐ శ్రీధర్‌కుమార్ నిందితునిపై క్రైమ్ నంబర్. 330/2023, యు/ఎస్ 302, 201 ఐపీసీ సెక్షన్ కింద కేసు నమోదు చేసి చార్జ్‌షీట్ ఫైల్ చేశారు. బాధితురాలి తరపున ప్రభుత్వ పబ్లిక్ ప్రాసిక్యూటర్ రవికుమార్ వాదించారు. కేసుకు సంబంధించిన వాదనలు విన్న రంగారెడ్డి జిల్లా న్యాయస్థానం ఆధారాలు అన్నీ పరిశీలించింది. నిందితునిపై అభియోగాలు రుజువు కావడంతో రంగారెడ్డి జిల్లా న్యాయమూర్తి వై.జయప్రసాద్ నిందితునికి జీవితకాల శిక్షతో పాటు రూ.10 లక్షలు జరిమానా విధిస్తూ తీర్పు వెల్లడించారు. మాయమాటలతో వంచించి, శారీరకంగా వాడుకొని పథకం ప్రకారం హత్య చేసిన పూజారి అయ్యగారి సూర్య సాయికృష్ణకు జైలు శిక్ష పడటంలో కేస్ ట్రయల్ సమర్థవంతంగా నిర్వహించిన కోర్టు డ్యూటీ ఆఫీసర్లు రామిరెడ్డి, ఎండీ ఖాజా పాషాను ఇన్స్‌పెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు.

భద్రాచలంలో ఘోర ప్రమాదం

(మొదటిపేజీ తరువాయి)

కూలీలు బలయ్యారు. వివరాల్లోకెళ్తే.. భద్రాచలం పట్టణానికి చెందిన శ్రీపతి అనే వ్యక్తి 1985-90 కాలంలో గ్రౌండ్ ఫ్లోర్ నిర్మించారు. ఆ ఇంటిపై రెండంతస్తుల నిర్మాణానికి పంచాయతీ నుంచి గతేడాది పర్మిషన్ తీసుకున్నాడు. గతేడాది కాలంగా ఆ ఇంటిపై ఐదు అంతస్తులు నిర్మాణం చేపడుతున్నారు. అప్పటికే శిథిలవస్థలో ఉన్న పాత నిర్మాణంపై కేవలం 9 అంగుళాలతో ఉన్న పిల్లర్ల సహాయంతో ఐదు అంతస్తులను నిర్మించిన ఫలితంగా బుధవారం మధ్యాహ్నం 2.30 గంటల సమయంలో భవనం ఒక్కసారిగా కుప్ప కూలింది. సంఘటన జరిగిన వెంటనే శిథిలాల కింద ఎంతమంది క్షతగాత్రులు ఉన్నారన్న విషయంపై కూడా స్పష్టత ఇవ్వకుండా సదరు శ్రీపతి పరారైనట్టుగా తెలుస్తోంది. కాగా, ఈ భవనం నిర్మాణం సమయంలో పలు సామాజిక, గిరిజన సంఘాలు పంచాయతీ, రెవెన్యూ అధికారులకు నాసిరకంగా ఉన్న పాత ఇంటిపై ఐదంతస్తుల భవనాన్ని నిర్మించడం ప్రమాదమని ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో తన అక్రమ నిర్మాణాన్ని కాపాడుకునేందుకు శ్రీపతి జాతీయ సేవా సమితి ట్రస్ట్ పేరుతో అధికారులను అడ్డుకొని భవన నిర్మాణ పనులను చేపట్టారు. ట్రస్ట్ పేరుతో విరాళాలు సేకరించి భవన నిర్మాణం చేపట్టారు. కూలిన భవనం పక్కనే ఓ ఆలయం నిర్మిస్తుండటం గమనార్హం.

స్పష్టత రాని క్షతగాత్రులు సంఖ్య

ఇద్దరు భవన నిర్మాణ కార్మికులు శిథిలాల కింద చిక్కుకున్నారని వారి కుటుంబ సభ్యులు రోదిస్తున్నారు. వారితో పాటు వలస కూలీలు కూడా ఉన్నారని చుట్టుపక్కల పలువురు చెబుతున్నారు. పట్టణానికి చెందిన ఉపేందర్ అనే భవన నిర్మాణ మేస్త్రి శిథిలాల కింద చిక్కుకున్నారని అతని భార్య చెబుతుండగా, తనతో పాటు మరో మేస్త్రి కూడా పనికొచ్చారని అతని సోదరుడు అంటున్నారు. వారితోపాటు చత్తీస్‌గఢ్ వలస కూలీలు సైతం పనిలో ఉన్నారని స్థానికులు చెబుతున్నారు. భవన యజమాని మాత్రం పరారీలో ఉండటంతో బాధితుల సంఖ్యపై స్పష్టత రాని పరిస్థితి నెలకొంది.

కొనసాగుతున్న సహాయక చర్యలు

సంఘటన జరిగిన వెంటనే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఎస్పీ రోహిత్ రాజ్‌తో పాటు పలు శాఖల అధికారులు, విపత్తు నివారణా అధికారులు హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకొని బుల్డోజర్లతో పాటు సింగరేణికి చెందిన పలువురు అధికారులు సహాయ చర్యలు ముమ్మరం చేశారు. ఇరుకు సందులు కావడంతో భారీ వాహనాలు రావడానికి ఇబ్బందులు తలెత్తాయి. ఆరంతస్తుల భవనం ఒకే చోట కుప్పగా కూలటంతో దాదాపు 5 స్లాబులను తొలగిస్తే తప్ప శిథిలాల కింద ఎంతమంది ఉన్నారన్న విషయం స్పష్టత రాదు. మరో 24 గంటల పాటు సహాయక చర్యలు కొనసాగే అవకాశం స్పష్టంగా కనబడుతున్నది. ఘటనాస్థలం వద్దకు వైద్యబృందాన్ని రప్పించారు. శ్రీరామనవమి బ్రహ్మోత్సవాలకు కొద్ది రోజుల వ్యవధిలోనే ఇటువంటి సంఘటన చోటు చేసుకోవడంతో మంత్రులు, అధికారులు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. మరో పది రోజుల్లో ముఖ్యమంత్రి భద్రాచలం పర్యటన ఉంది.

గత సంవత్సరమే భవనంపై ఫిర్యాదు

పురాతన భవనంపై ఐదంతస్తుల నాసిరకపు భవన నిర్మాణం చేపట్టడంపై పలు గిరిజన సంఘాలు, సామాజిక సంఘాలు గ్రామపంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావుకి, అప్పటి తహసీల్దార్‌కి ఫిర్యాదు చేసినా స్పందించలేదన్న ఆరోపణలు వినబడుతున్నాయి. ఈ నేపథ్యంలో జాతీయ మానవ హక్కుల సంఘం నేత ప్రదీప్ 2024 జులై నెలలోనే భవనంపై ఐటీడీఏ పీఓకి ఫిర్యాదు చేశారు. నాసిరకపు భవనాన్ని కూల్చకపోతే పెను ప్రమాదం తప్పదని హెచ్చరించిన నేపథ్యంలో ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి సంబంధిత భవనాన్ని కూల్చివేయాలని గ్రామపంచాయతీ ఈవోని ఆదేశించినప్పటికీ ప్రభుత్వ పెద్దల ఆదేశాలతో పంచాయతీ అధికారులు ముందుకు వెళ్లలేదని తెలుస్తోంది.

ఘటనపై సమగ్ర విచారణ చేపట్టాలి : సీపీఐ(ఎం)

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

భద్రాచలం పట్టణంలో నిర్మాణంలో ఉన్న ఆరంతస్తుల భవనం కూలిపోయిన ఘటనపై సమగ్ర విచారణ చేపట్టాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ ఒక ప్రకటనలో ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ ఘటనలో ఏడుగురు వ్యక్తులు మరణించారంటూ వస్తున్న వార్తలు ఆందోళన కలిగిస్తున్నాయని తెలిపారు. మృతుల కుటుంబాలకు రూ.50లక్షల పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. పాత భవనాన్ని దేవాలయంగా మార్చి, బలహీనమైన పునాదులు, పిల్లర్ల మీద భారీ నిర్మాణం చేపట్టడం వల్లనే ప్రమాదం సంభవించిందని పేర్కొన్నారు. భవన నిర్మాణంపై స్థానిక అధికారులకు అనేక ఫిర్యాదులందినా ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు. అధికారులు కఠినంగా వ్యహరించి ఉంటే ఈ ప్రమాదం జరిగేది కాదని అభిప్రాయపడ్డారు.

రైతులనుకుంటే ప్రభుత్వాలను దించగలరు

స్వామినాథన్ సిఫారసు ప్రకారం మద్దతు ధర కల్పించాలి : ప్రొ॥జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్స్‌లర్ అల్ధాస్ జానయ్య

రైతుల భూములు కార్పొరేట్‌లకు అప్పగించే కుట్ర : అఖిల భారత రైతు సంఘం ఉపాధ్యక్షులు సారంపల్లి మల్లారెడ్డి

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

రైతులు అనుకుంటే ప్రభుత్వాలను గద్దె నెక్కించగలరు.. గద్దె దించగలరని జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్స్‌లర్ అల్ధాస్ జానయ్య అన్నారు. స్వామినాథన్ సిఫారసుల ప్రకారం మద్దతు ధర ఇవ్వాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం మూడవ రాష్ట్ర మహాసభలు నిజామాబాద్‌లోని బీఎల్ఎన్ గార్డెన్‌లో ప్రారంభమ య్యాయి. ఈ కార్యక్రమంలో వైస్‌ఛాన్స్‌లర్ అల్ధాస్ జానయ్య, అఖిలభారత రైతు సంఘం ఉపాధ్యక్షులు సారంపల్లి మల్లారెడ్డి, వ్యవసాయ విశ్లేషకులు, సోమర్ల వ్యవసాయ శాస్త్రవేత్త దొంతి నర్సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అల్ధాస్ జానయ్య మాట్లాడుతూ.. మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించాలని కోరారు. ప్రపంచవ్యాప్తంగా 35 దేశాలు తిరిగి రైతుల గురించి అధ్యయనం చేశామని, అక్కడ కూడా రైతులకు ఇలాంటి పరిస్థితులే ఉన్నప్పటికీ మన దేశంలో ఇంకా ఎక్కువగా ఉన్నాయని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం అన్ని రాష్ట్రాల్లో రైతు భరోసా ఇచ్చి, రైతుకు ప్రోత్సాహక రాయితీలు అందించాలన్నారు. మొండి బకాయిల కింద 2014 నుంచి రూ.16 లక్షల కోట్లు కార్పొరేట్ శక్తులకు రాయితీలు ఇచ్చిన వాటిని వసూలు చేసి రైతన్నల కోసం ఖర్చు చేస్తే వికసిత్ భారత్ సాధ్యమవుతుందన్నారు. అఖిల భారత రైతు సంఘం ఉపాధ్యక్షులు సారంపల్లి మల్లారెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వం రైతులు పండించే పంటలు, వ్యవసాయ ఉత్పత్తులు కొనుగోలు చేసి వాటిని ప్రాసెస్ చేస్తే కోట్ల రూపాయల లాభం వస్తుందని, అలాంటిది మోడీ కార్పొరేట్ కంపెనీలకు దారాదత్తం చేస్తోందని విమర్శించారు. రానురాను రైతుల భూములు పూర్తిగా లాక్కొని తామే పంట పండించుకునేలా కార్పొరేట్లు చూస్తున్నారన్నారు.

తెలంగాణ ప్రభుత్వం

కలింనగర్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం

ఇమెయిల్: knrcmnr@rediffmail.com

'ఇ'- ప్రొక్యూర్‌మెంట్ టెండర్ ప్రకటన

నెం. E1/DB/MCK/8201/208/MCK/2024-25, తేది : 25.03.2025.

జంతువుల జనన నియంత్రణ ఆపరేషన్లు మరియు వీధి కుక్కల కొరకు యాంటీ ర్యాబిస్ వ్యాక్సినేషన్ (ఎబిసి కమ్ ఎఆర్‌వి), ఆపరేషన్ అనంతర సంరక్షణ, కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్‌లో, అంచనా వ్యయం రూ.33.00 లక్షలు, ఎంఐఎఫ్ క్రింద. బిడ్ డాక్యుమెంట్ డౌన్‌లోడింగ్ ప్రారంభ తేది :25-03-2025 సా. 04.00 గం. బిడ్ డాక్యుమెంట్ డౌన్‌లోడింగ్ ముగింపు తేది : 07-04-2025 సా. 04.00 గం. తదుపరి వివరాలను www.tender.telangana.gov.in వెబ్‌సైట్‌పైన చూడవచ్చును.

సం/- కమిషనర్, మున్సిపల్ కార్పొరేషన్, కరీంనగర్.

DIPR R.O.No.12214-PP/CL/ADVT/1/2024-25, Dt: 26-03-2025

తెలంగాణ ప్రభుత్వం

GHMC **ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ కార్యాలయం సర్కిల్ నెం.17, కె.జెడ్. జి.హెచ్.ఎం.సి ఖైరతాబాద్, హైదరాబాద్.**

'ఇ' ప్రొక్యూర్‌మెంట్ నోటీసు

నిట్ నెం. 34/EE/CIRCLE-17/KZ/GHMC/2024-25., తేది : 25-03-2025

పని యొక్క పేరు సివిల్ పనులు (06 సంఖ్యలో) అంచనా మొత్తం / ఇనివి రూ. 36.00 లక్షలు ప్రారంభ తేది/డౌన్‌లోడ్ ముగింపు తేది & సమయం ఎస్ఎల్.నెం.01 నుంచి 05 పనుల కొరకు 26-03-2025 @ మ. 12.00 గం. నుంచి 02-04-2025 మ.12.00 గం. వరకు మాత్రమే ఆఫీసర్ పేరు & చిరునామా ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్, సర్కిల్-17, జిహెచ్ఎంసి. తదుపరి వివరాలను ఇ-ప్రొక్యూర్‌మెంట్ @ https://www.tender.eprocurement.gov.in వద్ద చూడగలరు. ఇ-మెయిల్ చిరునామా : eec17.ghmc@gmail.com మొబైల్ నెం : 7337557246

సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్,

DIPR R.O.No.12257-PP/CL/ADVT/1/2024-25, Dt:26.03.2025

లాంఛనప్రాయంగా స్వాధీనతా ప్రకటన

ICICI Bank

బ్రాంచ్ కార్యాలయం: ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్., 4/10, మైత్రీ టవర్, బొమ్మనహల్లి హొసూర్ మెయిన్ రోడ్, బెంగళూరు- 560068.

ICICI బ్యాంక్ యొక్క అధీకృత అధికారిగా, సెక్యూరిటైజేషన్, రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 3తో చదవగల సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలతో సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజుల్లోగా నోటీసులో పేర్కొన్న మొత్తాను తిరిగి చెల్లించవలసిందిగా కోరుతూ దిగువ పేర్కొన్న రుణగ్రహీతలకు డిమాండ్ నోటీసులు జారీచేశారు.

బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో రుణగ్రహీత విఫలం చెందిన కారణంగా, ఇందుమూలంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలకు నోటీసు ఇవ్వడమేమనగా, దిగువ-పేర్కొన్న తేదీలలో సదరు రూల్స్ యొక్క రూల్ 8తో చదవదగిన సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారాలతో క్రింది సంతకందారు దిగువ వివరించిన ఆస్తిని లాంఛనప్రాయంగా స్వాధీనం చేసుకున్నారు. సదరు ఆస్తితో లావాదేవీలు జరపరాదని ప్రత్యేకించి రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలను ఇందుమూలంగా హెచ్చరిస్తున్నాం. ఆ ఆస్తితో ఏవైనా లావాదేవీలు జరిపినచో ICICI బ్యాంక్ లిమిటెడ్ వారికి చెల్లించుటకు లోబడి ఉంటుంది.

క్ర. సం.	రుణగ్రహీత(ల) పేరు/లోన్ అకౌంట్ నెంబర్	ఆస్తి యొక్క వివరణ/లాంఛనప్రాయంగా స్వాధీనతా తేది	డిమాండ్ నోటీసు తేది/ డిమాండ్ నోటీసులో పేర్కొన్న మొత్తం (రూ.)	బ్రాంచ్ పేరు
1.	కమ్మరి శివమోహన్ / శకుంతలమ్మ కె / LBHYD00006061405/ LBHYD00006399202/ LBHYD00006915757/ LBHYD00006915862/ LBHYD00006079848	జిల్లా రిజిస్ట్రార్ మహబూబ్‌నగర్, రెవెన్యూ జిల్లా జోగులాంబ గద్వాల, గద్వాల సబ్ రిజిస్ట్రార్ ఆఫీస, జమ్మిచేడు గ్రామశివారు, గద్వాల మున్సిపల్ ఏరియా ప్లాట్స్, గద్వాల సబ్ రిజిస్ట్రార్ ఆఫీస, సేల్‌డీడ్ డాక్యుమెంట్ నెం. 17411 / 2018, ప్లాట్ నెం.81, సర్వే నెంబర్ : 89, నా పేరుతో రిజిస్టరైనది, దక్షిణంవైపు కొలత 23'.3" × 40' అడుగులు, మొత్తం విస్తీర్ణం : 103.5 చ.గజాలు, (86.58 చ.మీటర్లు)కు సమానం, రెడ్ మార్కింగ్‌తో చూపబడినది, ప్రస్తుతం అది గద్వాల మున్సిపాలిటీ వద్ద ఉన్నది, సరిహద్దులు:- తూర్పు : ప్లాట్ నెం.64, పడమర: 20' అడుగుల వెడల్పు రోడ్, ఉత్తరం: ప్లాట్ నెం. 81 లోని మిగతా భాగం , దక్షిణం : ప్లాట్ నెం.80, ఈ సరిహద్దుల మధ్య ఉన్న ప్లాట్ సేల్‌డీడ్ డాక్యుమెంట్ లో పేర్కొనబడినది / లాంఛనప్రాయ స్వాధీనత: 21-03-.2025.	17/10/2024 Rs. 26,81,664.66/-	హైదరాబాద్

పైన పేర్కొన్న రుణగ్